## పన్నులు తగ్గడంతో మారుతీ సుజుకి, హ్యూండాయ్ కార్ల కోసం రికార్డు బుకింగ్‌లు

జీఎస్టీ పన్నులు తగ్గడంతో పాటు పండుగ సీజన్, కంపెనీలు ధరలు సవరించడంతో ఈ ఏడాదికి వాహన పరిశ్రమ రికార్డు స్థాయిలో డిమాండ్‌ను చూస్తోంది. ఇప్పటికే మారుతీ సుజుకి, హ్యూండాయ్ మోటార్ ఇండియా ఊహించని స్థాయిలో బుకింగ్‌లు సాధించా మని వెల్లడించాయి. దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పటికే అత్యధిక ఎంక్వైరీలు, బుకింగ్‌లు అందుకున్నామని తెలిపింది. గత 35 ఏళ్లలో చూడని స్థాయిలో జీఎస్టీ తగ్గింపు నిర్ణయం అమలులోకి రావడంతో సోమవారం మొదటిరోజే 80,000 ఎంక్వైరీలు వచ్చాయని, 25,000 కంటే ఎక్కువ కార్లను డెలివరీ చేశామని వెల్లడించింది.


www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
24 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :28 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-




### తెలంగాణలో ఆ 23 గ్రామాల్లో

# స్థానిక ఎన్నికలపై ‘సుప్రీం’ స్టే

- 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ
- దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు
- నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు
- తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దు




# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు

- 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులు
- 12 రాష్ట్రాల్లో రెవెన్యూ లోటు
- మిగులు ఆదాయంలో యూపీ టాప్
- రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ..
- రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్

### పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి

# సమ్మక్క, సారలమ్మలు

- ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు
- ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి.
- మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించింది
- వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం



**ములుగు**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే మేడారం ఆలయ అభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) మేడారంలో సమ్మక్క - సారక్క అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అనంతరం మేడారం ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు అధికారులు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో ఏకీభవించారు పూజారులు, ఆదివాసీ సంఘాలు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క - సారలమ్మ అమ్మవార్లని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటానని గుర్తుచేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎలాంటి లోటు - మిగతా3లో



### జీఎస్టీ సంస్కరణలు.. వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు

- ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి.
- నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి
- వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి.
- కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే.

### విలవిలలాడుతున్న రూపాయి



- భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి
- ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది.
- మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది



### కాంగ్రెస్ ఎంపీ ‘నెపోకిడ్’ పోస్ట్

- రాహుల్ గాంధీ గురించేనంటూ భాజపా సెటైర్లు
- “2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి



### త్వరలో వందే భారత్ స్లీపర్..!

- రైల్వే మంత్రి క్లారిటీ
- ప్రస్తుతం ఒక రైలు ఢిల్లీలో సిద్ధంగా ఉంది
- మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుంది

### పేదలను దోచుకోవడానికి

# జీఎస్టీ తెచ్చారు

- జిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్
- 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుంది
- కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగింది
- జిఎస్టితో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారు



**హైదరాబాద్**

పేదలను దోచుకోవడానికి జీఎస్టీ తెచ్చారని, జిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళ వారం గాంధీ భవన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా బీజేపీ ప్రజలను దోచుకుందని,కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగిందని ఆరోపించారు.జిఎస్టి తో పేదలకు లబ్ది చేసినట్టు బీజేపీ నాయకులు బిల్డప్ ఇస్తున్నారుజిఎస్టి అంటే గబ్బర్ సింగ్ టాక్స్ అని మొదటి నుండి చెప్తున్నాంపేదలను దోచుకోవడానికి జిఎస్టి తెచ్చారుశవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జిఎస్టి వేశారుజిఎస్టి ట్యాక్స్ తో ఏదైనా మంచిపని చేశారా..? అని ప్రశ్నించారు.ఆర్థిక సంక్షోభం నుండి తప్పించుకోవడానికే మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందితెలంగాణకు 7 వేల కోట్ల నష్టం వస్తోంది. దీన్ని పూడ్చే బాధ్యత కేంద్రానిదేతెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రి సంజయ్, కిషన్ రెడ్డి లు తెలంగాణకి - మిగతా3లో



### రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు


- జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది
- వర్షాలకు వదరలు పోటెత్తుతున్నాయి.
- వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి
- ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ

### కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?

- సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం
- డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించకూడదు
- క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోంది



# మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలి







**సంతృప్తికరమైన సేవలు అందించండి**
**విధినిర్వహణలో అలసత్వంవహిస్తే ఉపేక్షించేది లేదు**
**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**సామాన్యుడు అస్త్రం అల్లూరి జిల్లా :** మ్యూటేషన్ల పనులు వేగవంతం చేయాలని, సంతృప్తికరమైన సేవలు అందించి, పిజిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్లు, 22 మండలాల రెవెన్యూ అధికారులతో రేషన్ కార్డు సర్వీసెస్, రెవెన్యూ సదస్సులు, హౌసింగ్, పిబిఎస్ఎల్ఎ సర్వీసెస్, ఎపి సేవాపోర్టల్, క్యాస్ట్ సుమోటో డ్రైవ్, రెవెన్యూ తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. నేటికీ పెండింగ్ లో ఉన్న మ్యూటేషన్ పనులపై మండలాలవారీగా రివ్యూ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యూటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్లకు సంబందించి ప్రణాళికలు రూపొందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే రీసర్వే పురోగతిపై ఆరా తీశారు. ప్రణాళికలు వేసుకొని పనుల పురోగతికి చర్యలు చేపట్టాలన్నారు. అటవీ, రెవెన్యూ కి సంబంధించిన భూముల రీ రీసర్వే కోసం ఒక కమిటీ వేయాలన్నారు. అనంతరం పిజిఆర్ఎస్ నిర్వహణ కలెక్టర్ మాట్లాడుతూ లాప్సెస్ పై మండలాల వారీగా సమీక్షించి పనుల వేగవంతం చేయాలన్నారు. చౌకధర దుకాణల పరిశీలన కార్యక్రమం పై ఆరాతీశారు. అలాగే ఇంటి స్థలం కావాలని దరఖాస్తూ చేసుకున్న వారి వివరాలపై ఆరాతీసి, నేటికీ ఇంటి స్థలం మంజూరు కాకపోవడానికి కారణాలపై, పనుల పురోగతిపై ఆసహనం వ్యక్తం చేశారు. నెల రోజుల్లోగా అర్హులను గుర్తించి ఇంటి స్థలం మంజూరు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పట్టాలు లేని వారికీ పట్టాలు అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పనులు పురోగతి కావాలంటే అధికారులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఎపి సేవాపోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి ఫీడ్ బ్యాక్ కీలకమని, విధి నిర్వహణలో అలసత్వంవహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కారం అందించాలనే లక్షంతో విధులు నిర్వహించాలన్నారు. పౌర సర్ఫరాల పెండింగ్లో ఉన్న ధరఖాస్తులు పరిశీలనా కార్యక్రమం వేగవంతం చేయాలని, పెండింగ్లో వున్న ప్రతీ దరఖాస్తూ గ్రామ స్థాయిలో పరిష్కారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు పై సమీక్షించారు. ప్రస్తుతానికి పెండింగ్ లో ఉన్న పిటిషన్ లు రానున్న వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో అన్ని పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ లను పరిష్కరించే విధానాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేకంగా నియమించిన సిబ్బందితో ఆడిట్ చేయించి సమస్య పరిష్కారంలో ఏమైనా లోపాలు కనిపించినా, సరిగా పర్యవేక్షిచకుండా గ్రీవెన్స్ ముగించినా, అర్జీదారునితో సంబంధిత గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ అధికారి మాట్లాడకపోయినా సంబంధిత అధికారిపై చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎన్, రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తాహశీల్దారులు చొరవ చూపించాలన్నారు. ప్రతీ వారం సమస్యలు పరిష్కారానికి క్షేత్రస్థాయి సిబ్బందితో రివ్యూ చేయాలని సూచించారు. మూడు డివిజన్లలోని సబ్ కలెక్టర్లు సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ శాఖలకు ఏవైనా భూములు అప్పగించినట్లయితే ఆ భూములు ప్రభుత్వ శాఖల అధీనంలో లేకుండా వేరే ఎవరి అన్యాక్రాంతం లో ఉన్నట్లు ఐతే గత మూడు సంవత్సరాలు కు సంబంధించిన హ్యాండ్ ఓవర్ చేసిన భూములు వివరాలు క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి నివేదికలు పంపించమని తహసీల్దార్లకు ఆదేశించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ కె. పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు, వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్స్ మండల సర్వేర్లు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట ఏ పి టి ఆర్ ఏ.మండల అధ్యక్షుడు కొర్ర ఆనంద్ అనారోగ్యం

**" జ్వరంతో బాధపడుతున్న కొర్ర ఆనంద్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స"**
**" ఏ పి టి ఆర్ ఏ.మండల అధ్యక్షుడి త్వరితగతి ఆరోగ్యం కోసం ప్రజల ఆకాంక్షలు"**



**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హుకుంపేట ఏ పి టి ఆర్ ఏ.మండల అధ్యక్షుడు, ప్రజాశక్తి విలేకర్,కొర్ర ,ఆనంద్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత మూడు రోజులుగా ఆయనకు జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు తీవ్రంగా కనిపించడంతో కుటుంబ సభ్యులు సహచరులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఏ పి టి ఆర్ ఏ.సభ్యులు కలిసి ఆయనను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. వైద్యులు ఆయనను పూర్తిగా పర్యవేక్షిస్తూ అవసరమైన చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, త్వరలోనే కోలుకుంటారని వైద్యులు వెల్లడించారు. మండలంలోనూ, జిల్లాలోనూ ఆయనకు సన్నిహితులు, సహచరులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆరా తీస్తున్నారు. కొర్ర ఆనంద్ అనారోగ్య సమాచారం తెలిసిన వెంటనే స్థానిక ప్రజలు, స్నేహితులు, మీడియా వర్గాలు ఆయనను పరామర్శిస్తూ త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షలు వ్యక్తం చేస్తున్నారు. సామాజిక సేవ, సంఘ కృషి, జర్నలిజం రంగాలలో చురుకుగా పనిచేస్తూ వచ్చిన కొర్ర ఆనంద్ త్వరలోనే పూర్తిగా ఆరోగ్యవంతులు కావాలని అందరూ కోరుకుంటున్నారు.

# మానవత్వం చాటుకున్నా ప్రవేట్ పిఆర్వో అసోసియేషన్....

**మృతి చెందిన తోటి పిఆర్వో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....**



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏంకూరు మండలం ఊరుకులు పరుగుల జీవితంలో నిత్యం తమతో పాటు కలిసి తిరిగిన మిత్రుడు ఆనారోగ్యంతో మృతి చెందడంతో తోటి ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ పిఆర్వో యూనియన్లు సభ్యులంతా కలిసి మానవత్వం చాటుకున్నారు.మండల పరిధిలోని తిమ్మారుపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి క్రిష్ణ ఇటీవలే ఆనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో ల యూనియన్ జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీనివాస్ అద్వర్యం లో 32 వేల రూపాయలు యూనియన్ సభ్యులతో కలిసి క్రిష్ణ కూమారుడు కి మంగళవారం అందజేశారు.ఈసందర్భంగా జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీను మాట్లాడుతూ ప్రతి పిఆర్వో వృత్తిలో ఎన్ని సమస్యలు ఉన్న ధైర్యంగా ఎదుర్కొవాలని పిఆర్వో లు రౌండ్స్ కి వెళ్లేటప్పుడు హెల్మెట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. పిఆర్వో లకు ఏ ఇబ్బందులు ఉన్న తమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా గతంలో మరణించిన పిఆర్వో లకు సైతం తమ సంఘం అద్వర్యం లో ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని తెలిపారు.ఆర్థిక సహయం చేసిన ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ కమిటీ కి ఇసంపల్లి క్రిష్ణ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు అభినందించారు. ముందుగా క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో అసోసియేషన్ సభ్యులు వల్లభనేని విజయ్, కంకణాల రామారావు, షేక్ జానీ పాషా, బానోతు కృష్ణ, ఆదెర్ల కళ్యాణ్, మధు, శివ,సంపత్ , రాజేష్, జవీద్,ఉదయ్, రత్నం, శ్రావణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి స్ఫూర్తి కి విరుద్ధంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేసేవరకు పోరాటం ఆగదు.

**అరణ్య గర్జన యాత్రలో సి. పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి. పి. అప్పల నరస.**





**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :**సీతారామరాజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం ఆదివాసీల జీవన విధానం, సాంస్కృతిక గుర్తింపు, మరియు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని సి పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస విమర్శించారు.కె. డి పేట, అల్లూరి పార్క్ వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్ కు ముందుగా అల్లూరి సీతారామ రాజు, గంగాటన్న దొర సమాధిలకు నివాళిర్పించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందలు రాదు కు అల్లూరి స్ఫూర్తితో పోరాటం చేస్తామని బృందం ప్రతిజ్ఞ చేసింది. అనంతరం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడుతూ.. అరణ్య గర్జన జిప్ యాత్ర సీలేరు లో 22 న ప్రారంభించమని, 27 న మజ్జివలస లో ముగ్గింపు తో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ప్రాజెక్ట్ను తక్షణమే రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తోంది. ఈ ఒప్పందం ఆదివాసీల హక్కులను ఉల్లంఘ

## బావుసాయిపేటలో ఓటు చోరీపై అవగాహన

**రాహుల్ గాంధీ పిలుపుతో యూత్ కాంగ్రెస్ చైతన్యం**



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటు చోరీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఓటు చోరీ" కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 231 వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు ఓటు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. ప్రతీ ఓటు దేశ భవిష్యత్తును నిర్మిస్తుందని, ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎక్కలదేవి శ్రీనివాస్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పాకాల వినయ్, బూత్ అధ్యక్షులు జంగం దయాకర్, షేక్ అశ్రఫ్,నక్క నవీన్, చల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్




**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట. గోవిందరావుపేట తండ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగ లక్ష్మి మాట్లాడుతూ...పోషణ మాసం కార్యక్రమం ఈనెల 17 నుండి 16 అక్టోబర్ వరకు నెల రోజులపాటు అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో మురుపాల ప్రాముఖ్యత గురించి, పోషకాహారం గురించి, గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించడం, పుట్టిన వెంటనే గంటలోపు మురుపాలు పట్టించాలని వివరించారు.ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం ఇవ్వాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ చీటీ వెంకటరమణాదేవి , కార్యదర్శి బి నవీన్ సార్ మహిళ గ్రూపు అధ్యక్షురాలు, ఆశా కార్యకర్త, గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బతుకమ్మ సంబురాలు



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్. మండల పరిధిలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణం మంగళవారం బతుకమ్మ శోభతో కళకళలాడింది. దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో స్కూలు ఆవరణను అందంగా అలంకరించారు. తంగేడు, బంతి, గునుగు, మందార వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, లయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆ దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.?పాఠశాల ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, అలాగే నవరాత్రి, దసరా ఉత్సవాల విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను పరిచయం చేయడమే కాకుండా, వాటి పట్ల గౌరవాన్ని పెంచడం తమ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి భూమేశ్వర్ రావు, కరస్పాండెంట్ వి వెంకట సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువ రచయిత ఠాకూర్ అజ్మీరను సన్మానించిన కవులు కళాకారుల ఐక్యవేదిక

**సామాన్యుడి అస్త్రం జనగామ :** కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ అధ్వర్యంలో యువ రచయిత ఠాకూర్ అజ్మీరను బుధవారం ఘనంగా సన్మానించారు జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత బంజారా సేవా సంఘం నిర్వహణలో ద రెబల్ ఆల్గోరిథమ్" అనే పుస్తకాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఠాకూర్ అజ్మీరను ఐక్యవేదిక సన్మానించి అభినందించింది. జనగామ జిల్లాకు చెందిన 17 సంవత్సరాల యుక్త వయస్సులో కలిగిన ఠాకూర్ ఆంగ్లంలో పుస్తకం రాసి ముద్రించడం గొప్ప విషయమని అంటూ ప్రోత్సాహిస్తున్న తండ్రి, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ సర్పంచ్ అజ్మీర స్వామి నాయక్, మంగమ్మ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్యవేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి, పోతన




సాహిత్య వేదిక కల్నల్ మాచర్ల బిక్షపతి, కవులు, వ్యాఖ్యాతలు డాక్టర్ వేముల సదానందం, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గుండె కనకయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఈరోజు భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

**సామాన్యుడి అస్త్రం జనగామ సెప్టెంబర్.22** ఈరోజు భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం మరియు జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీ సౌడ రమేష్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 22 తారీకు మన ప్రియతమా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక నిత్యవసర వస్తువులు మరియు ఎలక్ట్రానిక్ మరియు మందులపైన రైతులకు సంబంధించి నటువంటి వస్తువుల పైన వాహనాల పైన జివిస్టి తగ్గుదల కోసం మరి పేద ప్రజల కు న్యాయం చేసే విధంగా న్యాయం చేకూరే విధంగా మరి ఈ యొక్క జీఎస్టీ సవరణ సంస్కార బిల్లు తీసుకురావడం జరిగింది ఇందులో భాగంగా ఉదాహరణకు నిత్యవసర వస్తువులు వెన్న నెయ్యి 12% నుంచి 5% తగ్గించడం జరిగింది. కొబ్బరి నూనె పాలు బాదం పాలు జీడిపప్పు బియ్యం 18% నుంచి 5% వరకు తగ్గించడం జరిగింది. రైతులకు సంబంధించిన ట్రాక్టర్స్ 12% నుంచి 5% ట్రాక్టర్ భాగాలకు 18% నుంచి 5% కు గృహ సామాగ్రి సిమెంటు ఉదాహరణకి 28% నుంచి 18% ఎలక్ట్రానిక్ టెలివిజన్ 28% నుంచి 18% కి సోలార్ వాటర్ హీటర్ సిస్టం 12% నుంచి 5% కు ఇలాగే అనేక వస్తువులపై జివిస్టి తగ్గింపు చేయడం జరిగింది ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు




కాబట్టి పేద మధ్యతరగతి యువత చిన్న చిన్న వ్యాపారులు అనేక వస్తువుల పైన జివిస్టి టాక్స్ లు తగ్గించడం 28% నుంచి 5% వరకు 12% నుంచి 5% వరకు 0%తగ్గించడం 28% నుంచి జీరో పర్సెంట్ కూడా తగ్గించడం జరిగింది ఈ విధంగా ప్రజల ప్రజల్లో దసరా దీపావళి పండుగ ముందుగా వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఉత్సవాలు చేసు కుంటున్నారు కాబట్టి ఇది అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజలు దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి కొంతం శ్రీనువాసు ప్రధాన కార్యదర్శులు ఐలోని అంజి రెడ్డి మరియు భాగాల నవీన్ రెడ్డి తోకల ఉమా రాణి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య జిల్లా కార్యదర్శిలు దుంపల సంపత్ చౌదర్పల్లి సతీష్ ఆఫీస్ సెక్రటరీ రవి రాజా జిల్లా మీడియా కన్వీనర్ కాదు గాయ రమేష్ జనగామ పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ యువ మోర్చా నాయకులు మైపాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి జగదీష్ పట్టణ కార్యదర్శి శివకృష్ణ యాదగిరి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలు,వెనక్కి తీసుకోవాలీ.

**13, 51జీఓ లను రద్దు చేయాలీ.**

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్**

**27న జరిగే అరణ్య గర్జన మహాసభను విజయవంతం చెయ్యాలి**



**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హుకుంపేట మండలంలోని రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర పాల్గొని మాట్లాడుతూ, హుకుంపేట మండలం మజ్జవలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదిత ఒప్పందాలు రద్దు చేయాలనీ 27న జరిగే అరణ్య గర్జన సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు కె.లోకనాదం హాజరౌతున్నట్టు తెలియజేశారు. ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలనీ పిలుపిచ్చారుఅల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం మన్యం పార్వతీపురం జిల్లా లోనీ 20 పంచాయతీలో 250 గ్రామంలో 50 వేల మంది ఆదివాసులు జలసమాధి చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలో చర్చించి రద్దు చేస్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతాన్నీ అదానీ, నవయుగ బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మొద్దు ఆదివాసులకు జల సమాధి చెయ్యవద్దనీ రౌండ్ టేబుల్ సమావేశం లోని వ్యక్తులు డిమాండ్ చేసారు. రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ ప్రాంతంలో భూమి,అడవులు సహజ వనరులుపై ఆదివాసులకు ప్రత్యేక హక్కులు కల్పించిందన్నారు. 1/70చట్టం,అటవిహక్కులచట్టం,పీసా ప్రకారం బడా సంస్థలకు ఇక్కడ భూములు,అడవులు పొందడం నిషేధం అన్నారు. సమత వర్సెస్ బిర్లా కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ తీర్పు ప్రకారం ఆదివాసీ గ్రామ సభలు ఆమోదంలేకుండ ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టారాదన్నారు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఆదివాసుల అడవులు,భూమి సహజవనరులు ప్రవేటు కంపెనీలకు అప్పగించేందుకు అటవి పర్యావరణ చట్ట సవరణ చేస్తూ ఏజెన్సీలో బడా కార్పొరేట్ సంస్థలకు 100 హెక్టార్ల వరకు అడవులు అప్పగించడానికి చట్టం తెచ్చింది కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలో అపారమైన సహజ వనరులు ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని ఆదివాసులు రాజ్యాంగ హక్కులు ఉల్లంఘించి హైడ్రో పవర్ ప్రాజెక్టులను అదానీ నవయుగ కంపెనీలకు అప్పగింసుటకు ప్రభుత్వం ముమ్మరం చేసింది గత వైసీపీ ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలోని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ఒప్పందాలు చేస్తే తెలుగు దేశం కూటమి ప్రభుత్వం అదే వోప్పందాలు కొనసాగిస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యం పెంచుతూ జివో 51,13 ఇచ్చింది జనసేన అధినేత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీశాఖ మంత్రిగా ఉంటూ ఏజెన్సీలో పర్యటిస్తూ ఆదివాసులకు చేతికి చెప్పులు అందించి ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 20 వేల ఎకరాలు అడవులు,పట్టభూములు అదానీ నవయుగ కంపెనీలకు అప్పగించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పాడేరు ఏజెన్సీలో ఆదివాసీల ఆమోదం లేకుండ డ్రోన్ సర్వేలు, సర్వే రాళ్ళు పాతే కార్యక్రమం ముమ్మరం చేస్తుంది ఆదివాసులు అడవులు,భూములు అదానీ నవయుగ కంపెనీలకు ఇవ్వద్దు జలసమాధి చెయ్యొద్దని వేల మంది ఆదివాసులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ముందుకు వెళుతుంది అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ చాపరాయి వలస,చిట్టంవలసలో నవయుగ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి 800 4290 (కోట్లు రూపాయలు) అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ గుజ్జెలిలో నవయుగ ప్రైవేటు సంస్థకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ (900 6535 కోట్లు (రూపాయలు )చింతపల్లి,జీకే వీధి మండల పరిధిలో ఎర్రవరం లో( 2400 ) సీలేరు 900 హైడ్రో పవర్ ప్రోజెక్టు ఒప్పందాలు చేస్తూ విద్యుత్ ఉత్పత్తికి పూనుకుందిఅనంతగిరి మండలం పెదకోటలో (18007200 (కోట్లరూపాయలు )హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి అదానీ ఎనర్జీ బడా ప్రవేట్ సంస్థకు అప్పగిస్తూ సుట్టుప్రక్కల (16 నీటి వనరులు ఉపయోగింసుటకు రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం జివోనంబర్ 51,13 విడుదల చేసింది జివో 51,13 హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాత సుట్టుప్రక్కల చిన్నచిన్న కాలువలు, గడ్డలు మరియు గోస్తని,శారద , రాయ్ వాడ రిజర్వాయర్ నీటి వినియోగనికి పూర్తి అధికారం కల్పించింది దీనివలన సుట్టుప్రక్కల ఆదివాసీ ప్రాంతాలు నీటి కొరత ఏర్పడి తీవ్రంగా నష్టపోతారు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణమూలో మొత్తం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం,మన్యం పార్వతీపురం జిల్లా పరిధిలో 20 పంచాయతీలు 250 ఆదివాసీ గ్రామంలో 50 వేల మంది జలసమాధి చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలు రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నధి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆగమెగలమీద ఇచ్చిన పర్యావరణ అనుమతులు రద్దు చెయ్యాలి,ఆదివాసుల ఆమోదంలేకుండా 1/70 , అటవిహక్కులచట్టం ,పీసా గ్రామ సభల ఆమోదంలేకుండ ఆదివాసుల హక్కులు ఉల్లంఘించి నవయుగ, అదా ని ప్రైవేటు సంస్థకు అప్పగించడం రాజ్యంగా విరుద్ధం ఆదివాసుల జీవనానికి,సంస్కృతికి తీవ్ర నష్టం కల్గిస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు జివో నంబర్ 51,13 రద్దు చేయాలని ఆదివాసీగిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నాది ఆదివాసుల ఆమోదం లేకుండా భూములు, ఇల్లు లు,అడవులపై, దొంగశాటున డ్రోన్ సర్వేలు, సర్వే రాళ్ళు పాతుతున్న నవయుగ, అదాని కంపెనీ ఏజెంట్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి. కృష్ణారావు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటి కన్వీనర్ మజ్జి సురేష్ కుమార్,కో కన్వీనర్ మజ్జి.కృష్ణంరాజు గారు ఆదివాసీ మహిళా సంఘం సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి, శింబోయి పరశురాం భూర్జ ఉపచర్పంచ్ దోనేరు రాము పోరాటకమిటి సభ్యులు గిరిజన సంఘం మండల నాయకులు వి లక్మన్ తదితరులు పాల్గొన్నారు

## ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని రహదారులు వంతెనలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** గత మూడు సంవత్సరాల క్రితం వరుదలకి జనగామ ప్రాంతంలోని గానుగపహాడ్ రోడ్డు మరియు చిటకోడూరు బ్రిడ్జి ధ్వంసం కావటం వలన, శాశ్వత పరిష్కారంగా ఈ రెండు బ్రిడ్జిలు నిర్మాణం కావాలని ఇక్కడి ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు, ప్రజలందరి కోరిక మేరకు జనగామ ప్రాంత ప్రజా ప్రతినిధులకు మరియు ప్రభుత్వ అధికారులకు ఎన్నో సార్లు వినతులు సమర్పించడం జరిగింది మరియు బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది, అంతే గాక తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాసన మండలిలో కూడా ప్రతిపదించిన ఇప్పటి వరకు ప్రభుత్వం బ్రిడ్జిల నిర్మాణం పై చర్యలు తీసుకోలేదు, ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిల నిర్మాణం చెపట్టి, ప్రజల సమస్యలను తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ పేర్కొన్నారు

## జనగామ లయన్స్ ఆఫ్ అదబ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణ కేంద్రంలోని 4 వ వార్డుకు చెందిన జనగామ లయన్స్ ఆఫ్ అదబ్ శ్రీభాష్యం రఘు గారి అమ్మ శ్రీభాష్యం జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మగలవారం విషయం తెలుసు కున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని జయశ్రీ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో దుర్గమ్మ గుడి లో మోడీ కోసం ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన నాయకులు భక్తులు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బీజేపీ జనగామ నాయకులు పెద్దోజు జగదీష్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 75 సంవత్సరాలు పురస్కరించుకొన్నా సందర్భంగా దేశంలోని పెదప్రజలకు జీఎస్టీ 10% తగ్గించి 25లక్షల మందికి గ్యాస్ కనెకషన్లు ఉచితంగా ఇచ్చి దసరా పండుగ కనుక ఇచ్చినందుకు జనగామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రధాని మోడీ దేశ ప్రగతిని ప్రపంచ దేశాల అందరికంటే ముందు వరుసలో ఉంచినందుకు మోడీ కి దుర్గా మాత అమ్మ వారి అనుగ్రహం ఉండాలని ఇంకా పది కాలాల పాటు ఇలాగే అందరి మీద దీవెనలు ఉండాలని సుఖ సంతోషాలతో అందరు ముందుకు సాగాలని దుర్గా మాత కి ప్రత్యేక ధన్యవాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో దుర్గా మాత గుడి అధ్యక్షులు పిట్టల సత్యం చౌదరి పల్లి సతీష్, దూసరి శివకృష్ణ, దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నా ప్రవెట్ పిఆర్వో అసోసియేషన్....

**మృతి చెందిన తోటి పిఆర్వో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....**



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏంకూరు మండలం ఊరుకులు పరుగుల జీవితంలో నిత్యం తమతో పాటు కలిసి తిరిగిన మిత్రుడు ఆనారోగ్యంతో మృతి చెందడంతో తోటి ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ పిఆర్వో యూనియన్ల సభ్యులం తా కలిసి మానవత్వం చాటుకున్నారు .మండల పరిధిలోని తిమ్మారుపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి క్రిష్ణ ఇటివలే ఆనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో ల యూనియన్ జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీనివాస్ అద్వర్యం లో 32 వేల రూపాయలు యూనియన్ సభ్యులతో కలిసి క్రిష్ణ కూమారుడు కి మంగళవారం అందజేశారు.ఈసందర్భంగా జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీను మాట్లాడుతూ ప్రతి పిఆర్వో వృత్తిలో ఎన్ని సమస్యలు ఉన్న ధైర్యంగా ఎదుర్కొవాలని పిఆర్వో లు రౌండ్స్ కి వెళ్లేటప్పుడు హెల్మెట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. పిఆర్వో లకు ఏ ఇబ్బందులు ఉన్న తమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా గతంలో మరణించిన పిఆర్వో లకు సైతం తమ సంఘం అద్వర్యం లో ఆర్థిక సహయం చేసి ఆదుకున్నామని తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ కమిటీ కి ఇసంపల్లి క్రిష్ణ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు అభినందించారు. ముందుగా క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో అసోసియేషన్ సభ్యులు వల్లభనేని విజయ్, కంకణాల రామారావు, షేక్ జానీ పాషా, బానోతు కృష్ణ, ఆదెర్ల కళ్యాణ్, మధు, శివ,సంపత్ , రాజేష్, జవీద్,ఉదయ్, రత్నం, శ్రావణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు కు ఘన నివాళి





**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి ఘట్ వద్ద రాష్ట్ర జీసీసీ చైర్మన్బికిడారి శ్రావణ్ కుమార్ఆధ్వర్యంలో 7వ వర్ధంతి జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్కిడారి శ్రావణ్ కుమార్బిఘన నివాళి అర్పించిన అనంతరం ఉచిత రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్కిడారి శ్రావణ్ కుమార్లి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడని అరకు నియోజకవర్గం పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని మారుమూల గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సీసీ రోడ్డు మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత కిడారి సర్వేశ్వర్రావుదని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడని కిడారి సర్వేశ్వర్రావు ఆశయాలను అమలు పరచడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్కిడారి శ్రావణ్ కుమార్లి బిఅన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,బీజేపీ సీనియర్ నాయకుడు పాంగి రాజారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, శతక బొంజుబాబు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి,పేటెలి దాసుబాబు,తామర్ల సత్యనారాయణ, వనుము లక్ష్మణ్, శివశంకర్, బొంజన్న దొర, కృష్ణారావు,లకే పార్వతమ్మ, ఉషారాణి,అంబిడి జ్ఞాన ప్రకాష్,ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,శెట్టి బాబురావు, అంటిపర్తి బుజ్జిబాబు, కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డంగి రాంమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు సిర్గం సూర్యకాంతం, తేడాబారికి ఆనంద్,కొంతేరి జగత్రాయ్, బొడ్డ శ్యామ్, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణీ,పి ఎ సి ఎస్ చైర్మన్లు నరంజి ప్రసాద్, సామల బాబూజీ, పాంగి సుబ్బారావు మాజీ ఎంపీటీసీ అంబిడి రాంబాబు టీడీపీ నాయకులు మండ్యాగురు స్వామి, పెల్లమల రామలింగం త్రినాధ్,మజ్జి చిన్ని, రామారావు, రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాకు ఉమ్మడి వ్యూహం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా** :విశాఖపట్నం /కోరాపుట్, : ప్రాంతీయ భద్రత, శాంతిభద్రతలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా పోలీసు బలగాల మధ్య కీలక అంతర్-రాష్ట్ర సమన్వయ సమావేశం ఈ రోజు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విజయవంతంగా జరిగింది. ఈ సమావేశం విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ఆలోచన మేరకు జరిగింది, ఇందులో ఇరు రాష్ట్రాల సీనియర్ పోలీసు అధికారులు సరిహద్దు సమస్యలను పరిష్కరించడానికి, సహకార యంత్రాంగా లను బలోపేతం చేయడానికి సమావేశ మయ్యారు.ఈ ఉన్నత స్థాయి సమావేశంలో 1. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సౌత్ వెస్టర్న్ రేంజ్, కోరాపుట్ డాక్టర్ కన్వర్ విశాల్ సింగ్, ఐపీఎస్, 2. ఎస్పీ, రాయగడ స్వతి ఎస్.కుమార్, ఐపీఎస్, 3. ఎస్పీ, కోరాపుట్ రోహిత్ వర్మ, ఐపీఎస్, 4. ఎస్పీ, మల్కన్గిరి వినోద్ పాటిల్ హెచ్., ఐపీఎస్ తో పాటు ఒడిశాలోని వివిధ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ (ఎస్డిపిఓలు) చురుగ్గా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 1. విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్, 2. అల్లూరి సీతారామ రాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, ఐపీఎస్, 3. పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాధవ్ రెడ్డి, ఐపీఎస్, మరియు వారి వారి ఎస్డిపిఓలు ప్రాతినిధ్యం వహించారు.

**విశాఖపట్నం రేంజ్ పోలీసులు సమర్పించిన ముఖ్యమైన సమాచారం మరియు సాధించిన విజయాలు:**

విశాఖపట్నం రేంజ్ పోలీసులు సమగ్రమైన ప్రజెంటేషన్ ద్వారా వారి చురుకైన చర్యలు మరియు ముఖ్యమైన విజయాలను వివరించారు. ఈ సమాచారం గంజాయి సమస్య మరియు ఇతర సరిహద్దు నేరాలను ఎదుర్కోవడానికి అమలు చేస్తున్న ప్రభావవంతమైన వ్యూహాలను హైలైట్ చేసింది:

**పంట ధ్వంసం:** గంజాయి సాగులో గణనీయమైన తగ్గింపు నమోదైంది. ఏఎస్ఆర్ జిల్లాలో గంజాయి పంట ధ్వంసం 2021-22లో 7,515 ఎకరాల నుండి 2024-25లో 93 ఎకరాలకు తగ్గింది. ఇది పోలీసు మరియు అంతర్-విభాగాల ప్రయత్నాల ప్రభావాన్ని చూపుతుంది.

**ప్రత్యామ్నాయ జీవనోపాధి**: రైతులను అక్రమ సాగు నుండి దూరం చేయడానికి, పోలీసులు 10,817.25 ఎకరాల్లో 22 రకాలకు చెందిన 4.68 మిలియన్ మొక్కలను పంపిణీ చేశారు. అలాగే 10,308 గ్రామాల్లోని 35,618 మంది రైతులకు 32,760 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలను అందించారు. ఈ సంవత్సరం 35,000 ఎకరాల్లో 30,000 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని విస్తరించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

**కేసుల గణాంకాలు:** గత మూడు సంవత్సరాల (2023, 2024, మరియు 2025) తులనాత్మక విశ్లేషణను పంచుకున్నారు, ఇది శాంతిభద్రతల చర్యల వివరాలను వెల్లడించింది:

2023: 553 కేసులు నమోదయ్యాయి, 32,261 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,764 మంది నిందితులను అరెస్టు చేశారు, మరియు 393 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 2024:




పోలీసులు 652 కేసులు నమోదు చేసి, 35,062 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,941 మంది నిందితులను అరెస్టు చేసి, 483 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**2025**: ఇప్పటివరకు, 377 కేసులు నమోదయ్యాయి, దీని ఫలితంగా 22,207 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, 1,038 మంది నిందితులను అరెస్టు చేసి, 244 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసు చర్యలు మరియు ఆర్థిక విచారణ:** పోలీసులు 51 మంది వ్యక్తులపై పీడీ చట్టం మరియు 80 మందిపై పిఐటి ఎన్డిపిఎస్ చట్టాన్ని ప్రయోగించారు. 13 మంది నిందితులకు చెందిన రూ. 10,04,89,621/- విలువైన ఆస్తులపై ఆర్థిక విచారణ కూడా నిర్వహించారు. 1,119 కంటే ఎక్కువ ఎన్డిపిఎస్ షీట్లు తెరవబడ్డాయి.

**"సంకల్పం" అవగాహన కార్యక్రమం:** "సంకల్పం" అనే విస్తృత సమాజ కార్యక్రమం అపారంగా విజయవంత మైంది. ఈ కార్యక్రమం 15,992 కార్యక్రమాలను నిర్వహించి, 11,896 గ్రామాలు మరియు పట్టణాల్లో 9,19,199 మంది ప్రజలకు చేరువైంది. ఇది 3,912 కళాశాలలు మరియు పాఠశాలల్లో 3,04,619 మంది విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసింది, మరియు 94,330 పోస్టర్లు/పత్రాలను పంపిణీ చేసింది.సహకార చర్చలు మరియు భవిష్యత్ ప్రణాళిక ఈ సమాచారం ఆధారంగా, ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య సమర్థవంతమైన సమన్వయం మరియు సహకారాన్ని బలోపేతం చేయడానికి చర్చలు జరిగాయి. చర్చించిన కీలక **సమస్యలు:**

మెరుగైన సమన్వయం మరియు సహకారం: నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సరిహద్దు అధికారుల మధ్య మెరుగైన కమ్యూనికేషన్, నిరాటంకమైన సహకారాన్ని ప్రోత్సహించడానికి ఇరుపక్షాలు కట్టుబడి ఉన్నాయి. పరారీలో ఉన్న నిందితుల పట్టుకోవడానికి: సరిహద్దు రాష్ట్రంలో ఆశ్రయం పొందిన పరారీలో ఉన్న నిందితులు మరియు నాన్-బెయిలబుల్ వారెంట్స్ ఉన్నవారిని పట్టుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

**ఆర్థిక విచారణలు**: నేరాల కోసం నిధులు సమకూర్చే వ్యవస్థలను అడ్డుకోవడానికి నిందితుల ఆస్తులను గుర్తించి, ఆర్థిక విచారణలు నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సమావేశం హైలైట్ చేసింది.

**చెక్ పోస్టుల పునర్వ్యవస్థీకరణ:** అక్రమ కార్యకలాపాలు, రాకపోకలను అడ్డుకోవడంలో వాటిని మరింత ప్రభావవంతంగా మార్చడానికి చెక్ పోస్టులను పునర్వ్యవస్థీకరించాలని అధికారులు అంగీకరించారు.

**అవగాహన కార్యక్రమాలు:** సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలకు నేరాల నివారణపై అవగాహన కల్పించడానికి, వారి సహకారాన్ని పొందడానికి ఉమ్మడి అవగాహన కార్యక్రమాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అక్రమ పశు వుల రవాణా మరియు ఆస్తి నేరాలు: అంతర్-రాష్ట్ర ముఠాలు పాల్పడుతున్న అక్రమ పశువుల రవాణా, పెరుగుతున్న ఆస్తి నేరాల సమస్యలను కూడా ఈ సమావేశం ప్రస్తావించింది.

**కోటియా గ్రామాల సమస్య:** ఈ ప్రాంతంలో శాంతి, సామరస్యం ఉండేలా కోటియా గ్రామాలకు సంబంధించిన సమస్యలను మరింత సున్నితంగా, మెరుగ్గా పరిష్కరించడానికి చర్చలో గణనీయమైన భాగం కేటాయించారు.తీవ్రవాదం: తీవ్రవాద కార్యకలాపాలను ఎదుర్కోవడానికి ఇంటెలిజెన్స్ పంచుకోవడం మరియు ఉమ్మడి కార్యకలాపాలను నిర్వహించడంపై కూడా చర్చించి, తీర్మానం చేశారు.

**నాటు సారా సమస్య:** ప్రజల ఆరోగ్యానికి మరియు శాంతిభద్రతలకు తీవ్రమైన ముప్పు కలిగించే అక్రమ సారా తయారీ మరియు అమ్మకాల సమస్యను అధికారులు పరిష్కరించారు.

ఒక చారిత్రాత్మక నిర్ణయంలో, ఈ కీలక సమస్యలపై నిరంతర కొనసాగింపు మరియు నిరంతర దృష్టిని నిర్ధారించడానికి ఇటువంటి సమన్వయ సమావేశాలను రెండు నెలలకు ఒకసారి నిర్వహించాలని ఏకగ్రీవంగా అంగీకరించారు. ఈ చురుకైన చర్య పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడానికి మరియు కొత్త వ్యూహాలను వేగంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది.ఈ సమావేశం ఎంతో సానుకూల వాతావరణంలో ముగిసింది, ఇరు రాష్ట్రాల అధికారులు విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ చొరవ మరియు దూరదృష్టిని ప్రశంసించారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా పోలీసు బలగాలు తమ సరిహద్దులను సురక్షితం చేయడానికి మరియు తమ పౌరుల భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి ఒకే, సమగ్ర యూనిట్గా కలిసి పనిచేయాలనే బలమైన సంకల్పానికి నిదర్శనం. ఈ ఉమ్మడి నిబద్ధత మరియు సహకార స్ఫూర్తి ఈ ప్రాంతంలో సమర్థవంతమైన శాంతిభద్రతల అమలుకు ఒక కొత్త శకానికి నాంది పలికింది.

## జాతీయ రక్తదాన దినోత్సవముసందర్భంగా 19సార్లు రక్తధానము 7సార్లు ప్లేట్ లేట్స్ ధానము చేసినందుకు దూసరి శివకృష్ణ





**సామాన్యుడి అస్త్రం జనగామ :** జాతీయ రక్తదాన దినోత్సవముసందర్భంగా 19సార్లు రక్తధానము 7సార్లు ప్లేట్ లేట్స్ ధానము చేసినందుకు దూసరి శివకృష్ణ ని జనగామ జిల్లా డిహెచ్ఎంవో బీజేపీ నాయకులు ఇతరులు అభినందించడము జరిగింది రక్తధానము చేసి ఎందరో జీవితాల్లో వెలుగునిప్పండి ఒకరు రక్తాధానము చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవొచ్చు భారతదేశన్ని యువతరాన్నిరక్తధానము చేయడానికి ముందుకు నడిపించి ప్రాణాపాయములో ఇతరుల జీవితాల్లో వెలుగును నింపవచ్చు యువతలో రక్తధానము పట్ల అపోహలను తొలగించాలి

## చేతి గోటి మీద అద్భుతంగా అతిచిన్న బతుకమ్మ

బంగారు వెండి వర్ణం గల పూసలతో అద్భుత సృష్టి

తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇచ్చిన రామకోటి రామరాజు





**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** బతుకమ్మ వేడుకల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా బతుకమ్మను తయారుచేసి వారి కళను ప్రదర్శిస్తారు. అదే విధంగా ఈరోజు చేతి గోటి మీద అతి చిన్న బతుకమ్మను చిత్రించి మంగళవారం నాడు ఆవిష్కరించి అందరిని అబ్బుర పరిచారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ బతుకమ్మలు ఎన్నో చిత్రించానని ఈ సారి అతి చిన్న బతుకమ్మకు శ్రీకారం చుట్టానన్నాడు. ఈ బతుకమ్మకు బంగారం, వెండి వర్ణం గల పూసలను ఉపయోగించానన్నాడు. తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇస్తున్నానన్నాడు.

## మానవత్వం చాటుకున్న గజ్వేల్ ఎస్సై రఘుపతి గౌడ్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ లోని వినాయక ఫర్నీచర్స్ దగ్గర తొగుట గ్రామానికి చెందిన చింత లక్ష్మి అనే మహిళ షాప్ ముందున్న మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి, పక్కనే ఉన్న సర్వీస్ వైర్లను ఆసరా కోసం చేతితో పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి కిందపడినది. అదే సమయంలో అటుగా వెళ్తున్న గజ్వేల్ ఎస్సై వి.రఘుపతి తన సిబ్బంది సంతోష్, స్వామి మరియు స్థానికులతో కలిసి అంబులెన్స్ రప్పించి క్షతగాత్రురాలిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## ఖని లోని 33వ డివిజన్ ఆవరణలోని అర్వో వాటర్ ప్లాంట్లు

సింగరేణి అధికారుల ద్వారా మరమ్మత్తులు చేయించిన

- మద్దెల దినేష్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన ఉమ్మడి 33వ డివిజన్ సరిహద్దులోని సింగరేణి స్టేడియం దగ్గరి ఆర్వో వాటర్ ప్లాంట్ జవహర్ నగర్ లోని హాసనుమాన్ గుడిలో లోని ఆర్వో వాటర్ ప్లాంట్లు గత కొన్ని రోజుల నుండి పనిచేయక పోవడంతో స్థానిక డివిజన్ల ప్రజలు మద్దెల దినేష్ దృష్టికి తీసుకరాగా సింగరేణి అర్జీ -1 సివిల్ డీ జీ ఎం కే జీ ఎన్ వరప్రసాద్ మరియు స్థానిక సివిల్ సూపర్ వైజర్ నవనీత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా హైద్రాబాద్ కు చెందిన టెక్నిష్యన్ లను పిలిపించి మరమత్తులు చేపించడం జరిగింది.

# వంగపల్లి రోడ్లు ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా

- వంగపల్లి ప్రజలు
రోడ్లపై గుంతలు తీవ్ర ఇబ్బందులు
గ్రానైట్ లారీల వల్ల పూర్తిగా చెడిపోతున్న రోడ్లు
పట్టించుకునే నాథుడే లేడా
రోడ్డు పరిష్కారం జరిగేనా





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామం రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామంలోకి వచ్చే ప్రధాన రహదారి, గ్రామాన్ని దాటి వెళ్ళే అంతర్గ్రామ రహదారులు పెద్ద గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతకుముందే రోడ్ల దారుణ స్థితిపై వార్తలు వచ్చినప్పటికీ, పరిస్థితి మారకపోవడం గ్రామ ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ రహదారిపై సంచరిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామం నుండి రోజూ గ్రానైట్ లారీలు వెళ్తున్నాయి. భారీ బరువుతో వెళ్లే ఈ లారీలు రోడ్లను మరింత దెబ్బతీస్తున్నాయి. వర్షాకాలం రావడంతో గుంతలు నీటితో నిండిపోవడం వల్ల రహదారి మరింత ప్రమాదకరంగా మారింది. చిన్న వాహనాలు, బైకులు, ఆటోలు తరచూ స్లిప్ అవుతూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఈ రహదారిపై ప్రయాణించడం గ్రామస్తులకు ఒక భయంకర అనుభవంగా మారింది. గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను సంప్రదించినా స్పందన రాకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. ప్రజలు డిమాండ్ చేస్తూ చెబుతున్నారు: "గ్రామంలో నుండి రోజూ కోట్ల రూపాయల విలువైన గ్రానైట్ రాళ్లు వెళ్తున్నాయి, కానీ మా ఊరి రోడ్లకు మాత్రం ఒక్క పైసా ఖర్చు పెట్టడంలేదు. రహదారులు బాగుపరిచే వరకు మాకు నిజమైన న్యాయం జరిగినట్టుకాదు." అధికారులు వెంటనే స్పందించి రహదారిని పునరుద్ధరించి, కొత్త రహదారి పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరిస్తున్నారు.

# సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి ఆందోళనల వల్లనే లాభాల్లో వాటా ప్రకటన చేశారు.

- గుర్తింపు సంఘం తో చర్చించకుండా యాజమాన్యం ఏకపక్షంగా ప్రభుత్వం తో ప్రకటన చేయించడం సరైన విధానం కాదు.
- కాంట్రాక్టు కార్మికుల వల్లే లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం పది వేల బోనస్ ఇవ్వకుండా బిక్షం లాగా రూ.500 లు పెంచడం ఏంటి?
- గుర్తింపు సంఘాలను, కార్మికుల ను అవమానించిన యాజమాన్యం, ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్నాం.
- ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :**సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన ఆందోళనల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం లాభాల్లో వాటా ప్రకటన చేశారని, ఇట్టి ప్రకటన విషయం లో యాజమాన్యం గుర్తింపు సంఘం తో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోని కార్మికుల ను, గుర్తింపు సంఘాలను అవమానించిదని దీనిని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు గడిచినా లాభాలు ఎన్ని వచ్చాయో చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే ఏఐటియుసి సెప్టెంబర్ 19 న లాభాలు ప్రకటించి 35 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించడం ద్వారా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది 34 శాతం వాటా ప్రకటన చేశారని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 20 న ముఖ్యమంత్రి ని కలిసి లాభాల్లో వాటా ప్రకటన కార్మికుల ముఖ్యమైన పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం తో సెప్టెంబర్ 22 న యాజమాన్యం లాభాల్లో వాటా ప్రకటన కార్యక్రమంలో పాల్గొనాలని గుర్తింపు సంఘం కు తెలుపగా మా యూనియన్ నాయకత్వం హాజరు కావడం జరిగిందని, కాని యాజమాన్యం సంస్థ కు వచ్చిన లాభాలను గుర్తింపు సంఘం తో చర్చించకుండా ఏకపక్షంగా ప్రభుత్వం తో ప్రకటన చేయించడాన్ని సోమవారం సింగరేణి భవన్ లో జరిగిన సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం తీరు కార్మికులను, గుర్తింపు సంఘం ను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో వాటా విషయంలో యాజమాన్యం సరైన విధానం అవలంబించలేదని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో లాభాల్లో వాటా ప్రకటన విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న గత ముఖ్యమంత్రులు గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం తో చర్చలు జరిపి ప్రకటించే ఆనవాయితీ ఉందని, కానీ 2014 నుంచి కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రులను, ఎమ్మెల్యే ల సమక్షంలో వాటా ప్రకటన విధానాన్ని మార్చారని ఆయన ఆరోపించారు, అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన ఆరోపించారు. గత కేసిఆర్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏం లేదని, ఈ ప్రభుత్వం కూడా కేసిఆర్ విధానాలను సింగరేణి లో అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు. సోమవారం జరిగిన లాభాల్లో వాటా ప్రకటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి ఆరువేల కోట్ల పైగా లాభాలు వచ్చాయని, నాలుగు వేల కోట్ల రూపాయలు సంస్థ భవిష్యత్తు అవసరాల కోసం అని పక్కకు పెట్టి కేవలం 2360 కోట్ల రూపాయల నుంచి 34 శాతం వాటా ఇస్తున్నామని 809 కోట్ల రూపాయలు దసరా పండుగ లోపు చెల్లిస్తామన్నారని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల వల్లే లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం పది వేల రూపాయలు బోనస్ అడిగితే ఇవ్వకుండా 500 పెంచడం ఏమిటి అని, బిక్షమా అని ఆయన ప్రశ్నించారు. లాభాల్లో వాటా ప్రకటన అనంతరం మా యూనియన్ నాయకత్వం అంతా సింగరేణి భవన్ కు వెళ్లి యాజమాన్యం అనుసరించిన వైఖరి ని తీవ్రంగా వ్యతిరేకించామని ఆయన పేర్కొన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల స్వంత ఇంటి పథకం, మారుపేర్ల సమస్య, కొత్త గనులు, అలవెన్సుల పై ఆదాయపు పన్ను చెల్లింపు, తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని, ముఖ్యమంత్రి స్పందించి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. దీని పై యాజమాన్యం తో మాట్లాడగా త్వరలోనే సమస్యల పై చర్చించేందుకు నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాల కు పిలుపు నిస్తుదని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఆర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు దాసరి శ్రీనివాస్, పెద్దెల్లి శంకర్,సంతోష్,అటికేటి రాజు,సమ్మి రెడ్డి,శంకర్ రావు, ఆకుల సురేష్, కీర్తి శేఖర్,రాజేందర్, తిరుపతి, వెంకటేష్, రాజయ్య, శ్రీ కాంత్ పడాల కనకరాజు, గంగారపు చెంద్రయ్య,ఆర్ రాజేశ్వరరావు,జె.దేవయ్య, తాని రాజబాబు, కలవల జగన్నాథం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యక్రమాలకా రియల్ వ్యాపారుల కోసమా.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్వాణపై పోలీసులకు ఫిర్యాదు.

ఎమ్మెల్యే ఓఎస్ డి లేదా.



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు కోసం సమావేశాలు పెట్టవలసిన చోట రియల్ వ్యాపారులు సమావేశాలు ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యే ఓ ఎస్ డి ఏం చేస్తున్నట్లుని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దుర్వినియోగంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ వ్యాపారులు సమావేశాలు ఏర్పాటుచేస్తున్నారని వాటిని చూసి ఎమ్మెల్యే ప్రత్యేక అధికారి ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల సమావేశాలకు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఎమ్మెల్యే మినహా ఇతరులు ఎవరు సమావేశాలు ఏర్పాటు చేయకూడదని గతంలోనే తాము ఫిర్యాదు చేశామని ఆయన గుర్తు చేశారు. జన్మదిన వేడుకలు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల సమావేశాలకు వాడుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్ మడుగురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శులు చిక్కుడు ప్రసాద్ పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, మంద వెంకట్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో కూటమి ప్రభుత్వాన్ని తమదైన శైలితో దుమ్ము దులిపిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. అమలాపురం. ఈరోజు శాసనమండలిలో తల్లికి వందనం పథకం అమలులోని లోపాలపై శాసనమండలిలో అధికార పక్షాన్ని ఏకిపారేసిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ . గత ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మబడి పథకాన్ని కాపీ కొట్టి పేరు మార్చి తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎన్నికలు అయిన తర్వాత ఒక సంవత్సరం తల్లికి వందనం పథకాన్ని ఎగ్గొట్టి, చివరకు 13వేల రూపాయలు విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేయడం జరిగింది. ఇందులో దాదాపుగా 30 లక్షల మంది తల్లికి వందన పథకం విద్యుత్ బిల్లులు, ఫోర్ వీలర్, ఇన్కమ్ టాక్స్ ,చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే అంగన్వాడి, ఆశా వర్కర్లు మొదలగువారి పిల్లలకు తల్లికి వందనం పథకం ఎగ్గోట్టారు.ఎస్సీ, బీసీ విద్యార్థులకు 7 లేదా 8 వేల రూపాయలు వేసి చేతులు దులుపుకున్నారు అని కూటమి ప్రభుత్వం పై శాసనమండలిలో మండిపడ్డారు. రాష్ట్రంలో మొత్తం 87.42 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు చేయవలసి ఉండగా కేవలం 50 లక్షల మందికి అందించి దాదాపుగా 30 లక్షల మందికి ఈ పథకాన్ని ఎగ్గొట్టింది. ఇజ్రాయిల్ అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ కచ్చితంగా సమాధానం చెప్పలేకపోయారు. వివిధ కారణాల ద్వారా తల్లికి వందనం పథకం అందని విద్యార్థుల సంఖ్య స్పష్టంగా చెప్పలేకపోయారు.

## విద్యార్థి దశ నుండే మంచి నడవడిక కలిగి ఉన్నత స్థాయికి చేరాలి.

డ్రగ్స్ వద్దు బ్రో! యువత భవిష్యత్తు, మహిళలు రక్షణ కోసం జూనియర్ కాలేజీ లో పోలీసుల చైతన్య కార్యక్రమం





**సామాన్యుడి అస్త్రం కోనసీమ జిల్లా :**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం పోలీసు ఉన్నతధికారులు విద్యార్థులకు ప్రేరణాత్మకమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో "డ్రగ్స్ వద్దు బ్రో", సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాలపై ముఖ్యమైన విషయాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే విషాదకర మత్తుపదార్థాల వాడకానీకి దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల శరీరానికి మరియు మనసుకు కలిగే దుష్ప్రభావాలను వివరించి, వాటి నుండి దూరంగా ఉండమని సూచించారు.సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ, సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, ఆన్లైన్ గేమింగ్ లేదా మోసపూరిత వెబ్సైట్ల ద్వారా తరచూ జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, అనుమానం కలిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, గౌరవం మరియు సురక్షిత వాతావరణాన్ని కల్పించడం యువత కర్తవ్యమని గుర్తు చేశారు.అలాగే, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, హెల్మెట్,వాడకం తప్పనిసరి అని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చైతన్య కలిగించడంతో పాటు మంచి పౌరులుగా ఎదగడానికి విలువైన సందేశం ఇచ్చారు.

## హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా మద్దుల



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :**హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి మండపేట శాఖ అధ్యక్షులుగా మండపేట కు చెందిన బీజేపీ నాయకులు మద్దుల సుబ్బారావు నియమితులయ్యారు. హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్నూలు బసవరాజు, ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్య, నల్లమిల్లి సుబ్బారావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు రామరాజు ల ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎంపికచేశారు. అలాగే మండపేట కమిటీ ప్రధాన కార్యదర్శిగా చంద్రు భార్గవ్ సాయిరాం చౌదరి, ఉపాధ్యక్షులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలను ఎంపిక చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ నాయకులు దిశా నిర్దేశం చేశారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ, ఉచిత దర్శన ఏర్పాటు, దేవాలయాలలో గోశాల ఏర్పాటు, దేవాలయాల్లో భక్తుల ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర సమస్యలపై పోరాటం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంకటాల మురళీకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్య, నల్లమిల్లి సుబ్బారావు రవి, రామరాజు, కోన సత్యనారాయణ, వాకచర్ల గుప్తా, కంచర్ల ప్రసాద్, పులవర్తి జగదీష్, సుమర్తి సురేష్, కొల్లూరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ వారి ఊరేగింపు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో మోదులగూడెంకి చెందిన మహంకాళి యువత ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున అమ్మవారిని జమ్మికుంట పురవీధుల గుండా పోతరాజులతో డప్పు చప్పులతో ఘనంగా ఊరేగింపు చేసి అమ్మవారిని ప్రతిష్టాపించడం జరిగింది రెండవ రోజు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి దేవి గ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహంకాళి యూత్ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు అమ్మవారికి పూజలు చేసి ప్రజలు పాడిపంటలు పండి పశువులు బాగుండాలని కోరారు.

# కూరగాయల మార్కెట్ హమాలీల కూలీ రేట్లు పెంచాలి





- మార్కెట్ లో ఆందోళన చేసిన హమాలీలు.
- కూలీ రేట్లు పెంచమంటె హమాలీలను దొంగలంటారా ..?
- హోల్ సేల్ వ్యాపారుల పై మండిపడ్డ హమాలీ కార్మికులు.
- కూలీ రేట్లు పెంచాలని హోల్ సేల్ వ్యాపారుల కు వినతి పత్రం ఇచ్చిన హమాలీ సంఘం అద్యక్షులు ఎం.ఎ.గౌస్.

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో కూరగాయల మార్కెట్ లో హోల్ సేల్ షాపుల వద్ద ఆందోళనకు దిగడం జరిగిందని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో ఆందోళన చేస్తున్న హమాలీ కార్మికుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచలేదని, హోల్ సేల్ వ్యాపారుల కు, లేబర్ అధికారుల కు ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చినా వ్యాపారులు కూలీ రేట్లు పెంచకుండా హమాలీలను దొంగలుగా చిత్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాత్రనక, పగలనక చాలిచాలని కూలీ రేట్లతో హమాలీ కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి హోల్ సేల్ వ్యాపారులకు చేదోడు వాదోడుగా ఉంటూ కష్టించి పని చేయడం వల్లే, హోల్ సేల్ వ్యాపారుల కు లక్షలాది రూపాయలు లాభాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా కూలీ రేట్లు పెంచాలని పోరాటాలు చేస్తున్న హోల్ సేల్ వ్యాపారుల కు చీమ కుట్టినట్లు లేదని, పైగా వారిని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. కూలీ రేట్లు పెంచాలని గత కొద్ది రోజుల క్రితం మా యూనియన్ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ సమక్షంలో హోల్ సేల్ వ్యాపారులు చర్చలు జరిపి పరిష్కారం చేసుకుంటామని చెప్పి వారం రోజులు గడిచినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన హోల్ సేల్ వ్యాపారుల పై మండి పడ్డారు. ఆందోళన అనంతరం హమాలీ కార్మికులు కూలీ రేట్లు పెంచాలని హోల్ సేల్ వ్యాపారులు కు వినతి పత్రం సమర్పించారు. హోల్ సేల్ వ్యాపారులు తొందరగా కూలీ రేట్ల పెంపు పై నిర్ణయం తీసుకోవాలని లేనిచో సమ్మెకు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్, జానీమియ, బండారి రవి, జే.శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బీజేపీ శ్రేణులు



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** రావులపాలెం.ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బీజేపీ శ్రేణులు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రైతుల కోసం సన్న కారు, చిన్న కారు ప్రజల కోసం జీఎస్టీ స్లాబ్ తగ్గించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు రావులపాలెంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి నివాసం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిని పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ స్లాబ్ లను తగ్గించి జీఎస్టీ నూతన సంస్కరణలతో నిత్యావసర సరుకుల జీఎస్టీ రేట్లను తగ్గించి దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మేలుచేకూర్చుతూ తీసుకొచ్చిన జీఎస్టీ దసరా ఉత్సవాల నాడు అమల్లోకి రావడంతో ప్రధాని మోడీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న నిర్ణయాలకు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి గోనెమడతల కనకరాజు. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు. మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ. నాయకులు వీరణాల రమణబాబు. పి. వెంకటలక్ష్మి.తదితరులు పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు,

టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో చదువుతున్నటువంటి విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లరి ముద్దుగా కనిపించుకొని తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి భవిష్యత్తు కోసం గురుకులాలకు చదువుకోవడానికి పంపిస్తే చదువు దేవుడెరుగు కానీ వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సుజాత తిరుపతి లకు మొదటి కుమారుడు అయినటువంటి అఖిలేష్ నాయక్ ఆరోవ తరగతి ఈ సెక్షన్లో చదువుతున్నారని ఆ విద్యార్థికి గత కొన్ని రోజులుగా క్యాబిస్ (గజ్జి) వంటి వ్యాధి సోకడంతో బాధపడుతున్న క్రమంలో హెల్త్ సూపర్వైజర్ నిర్లక్ష్యంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారని తన తండ్రి తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడని ఫోన్లో తెలపడంతో పాఠశాల గేటు వద్ద ఉండి ప్రిన్సిపల్ ఫోన్ చేయగా నీకు ఎందుకు ఫోన్ చేశాడంట ప్రవర్తించి అనారోగ్యంతో ఉన్న తమ కుమారుడిని పంపించకపోవడం వల్ల ఈ దుస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు, దసరా సెలవులు ఇవ్వడంతో తమ కుమారుని ఆరోగ్య పరిస్థితి చూడగా ఆవేదనతో పుట్టావాటిగా కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి వేలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేస్తున్నామని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ వుమెన్ (మహిళా ) కావడంతో విద్యార్థులు తమకు ఉన్నటువంటి వ్యాధులను చెప్పలేక / చూపించలేక పోయారని తెలిపారు, విద్యార్థులు (బాలుర) విద్యాలయంలో ఉమెన్ (మహిళా) హెల్త్ సూపర్వైజర్ ఉండడం సరికాదని తెలిపారు, వారిని వెంటనే తొలగించి మెన్ (పురుషులు) సూపర్వైజర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, గతంలో విద్యార్థులు అనారోగ్య బారిన పడిన వెంటనే హెడ్ ఆఫీస్ లో మనీషియ హెల్ప్ డెస్క్ ఉండేదని పట్టి హెల్ప్ డెస్క్ ను నేటి ప్రభుత్వం తొలగించడం వల్ల పిల్లలు అనారోగ్య పాలన అవుతూ ప్రాణాలను కోల్పోతున్నారని మండిపడ్డారు, తల్లిదండ్రులు తమ పిల్లలను బంగారు భవిష్యత్తు కోసం గురుకులాలకు పంపిస్తే వారికి రక్షణ కరువైందని తల్లిదండ్రులు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)కు తెలిపారని, గురుకుల తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయని మండిపడ్డారు, ఇలాంటి వాటిపై అధికారులు ఉపాధ్యాయులు తీర్మారకుంటేవారికి తగిన బుద్ధి చెబుదామని తెలిపారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా స్లీపింగ్, సానిటేషన్, వాటర్ ట్యాంక్ పరిశుభ్రత, ఆర్వో ప్లాంట్ శుభ్రం చేయకపోవడం, పౌష్టిక ఆహారం అందక విద్యార్థుల ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేస్తూ ప్రశ్నించిన తల్లిదండ్రులపై నియంతగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు/ ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలలో విద్యార్థినీ విద్యార్థులు అనేకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు,సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారణ జరిపి నిర్లక్ష్యం చేసిన అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు చేపడుతూ , విద్యార్థుల అనుకుంటున్న సమస్యల పరిష్కారం చేయ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ)ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.




## దేవరపల్లి క్వారీపై కురిడిమెట్ట గ్రామస్థుల వినతిపత్రం

క్వారీ బ్లాస్టింగ్ ఆపాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

జిల్లా కలెక్టర్ సానుకూల స్పందనపై గ్రామస్థుల ఆశాభావం

క్వారీ బ్లాస్టింగ్‌తో పగుళ్లు, పంట నష్టం ప్రజల ఆందోళన





**సామాన్యుడి అస్త్రం పాడేరు:**అల్లూరి జిల్లా దేవరపల్లి క్వారీ నిర్వహణ బ్లాస్టింగ్ కారణంగా కురిడిమెట్ట, కొత్తబు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఒక సంవత్సరం నుండి పోరాటం చేస్తున్న ప్రజలు తాత్కాలికంగా బ్లాస్టింగ్ ఆగినా, ఇటీవల క్వారీ యజమానులు స్థానిక నాయకులతో కుమ్మక్కై పోలీసులు ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామస్థులు విలేకరులతో మాట్లాడుతూ "పోలీసులు రాత్రి వేళల్లో స్టేషన్‌కు పిలిచి అక్రమ కేసులు పెడతామని భయపెడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఐటీడీఏ పీవోకు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. గ్రామాల్లో ఇప్పటికే క్వారీ బ్లాస్టింగ్ వల్ల 11మంది చిన్నారులు మరణించగా, ఇళ్లు పగిలిపోవడం, పంట పొలాలకు రాళ్లు పడి నష్టం జరగడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. తిరిగి బ్లాస్టింగ్ ప్రారంభమైతే ప్రాణనష్టం జరుగుతుందని, ఇళ్లు కూలిపోతాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీతో తాము న్యాయం పొందుతామన్న విశ్వాసం ఉందని, అనుమతులు రద్దు చేయకపోతే పెద్దఎత్తున ఆందోళన తప్పదని గ్రామస్థులు హెచ్చరించారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సామాన్యుడి అస్త్రం, పటాన్ చెరు:** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి సద్దుల బతుకమ్మ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు ఒకచోట చేరి ఘనంగా ఆడిపాడుతూ సాంప్రదాయ పూలతో బతుకమ్మను ఆరాధిస్తారు. ఈ క్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం జరిగే సద్దుల బతుకమ్మకు భారీ ఎత్తున మహిళలు హాజరవుతారని భావిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారి కూడా తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా సంస్కృతిక విభావరి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. ప్రముఖ జానపద, సినీ గేయకారులు బతుకమ్మ వేడుకలకు మరింత ఆకర్షణ చేకూర్చనున్నారు. అదేవిధంగా ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. మహిళల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చెరువు ఘాటు వద్ద జిహెచ్ఎంసి సిబ్బంది, గజ ఈతగాళ్లు విధుల్లో ఉండనున్నారని తెలిపారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బందిని సైతం సమకూర్చుతున్నామని చెప్పారు. "మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను ఘనంగా, విజయవంతంగా జరుపుకోవాలి" అని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?



**ఇంటర్నెట్‌డెస్క్:** కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది. డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూ దదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది. "బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది. అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం.. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# పేదలను దోచుకోవడానికి జీఎస్టీ తెచ్చారు

-మొదటిపేజీ తరువాయి

వస్తున్న నష్టాన్ని ఎలా పుడుస్తారో చెప్పాలికేంద్రం పెద్దన్న పాత్ర పోషించి అండగా ఉండాలిగుజరాత్ , ఏపీ, బీహార్ లాంటి రాష్ట్రాలను తప్పాజిఎస్టి తెచ్చి పేదల నడ్డి విరిచింది మీరే... ఇప్పుడు తగ్గించింది మీరేజీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా.. ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడి కి అందలేదుజీఎస్టీ స్లాబుల పేరుతో ప్రతి వస్తువు మీద అదనపు పన్నులు వేసి పేదలు మోయలేని భారాన్ని చేశారు.జీఎస్టీ వచ్చి 8 సంవత్సరాలు అయింది.. 8 సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇన్ని వేల కోట్లు ఆదా అవుతున్నాయని చెబుతున్నారు.. అంటే 8 సంవత్సరాలు మీరు ప్రజల రక్తం పీల్చుకు తిన్నట్టే కదా..మా నాయకుడు రాహుల్ గాంధీ మొదటి నుండి చెబుతున్నారు.. ఇది జిఎస్టి కాదు గబ్బర్ సింగ్ ట్యాక్స్ అనిఇది సహేతుకంగా లేదు.. స్లాబులు కాదు రేట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.. కాని కేంద్ర ప్రభుత్వ మాత్రం పెడచెవిన పెట్టిందిమీరు తెచ్చిన జీఎస్టీ లో 18,24 శాతలలో ప్రజలు అధికంగా వినియోగించే వస్తువులు చేర్చారు..పది సంవత్సరాలపాటు జీఎస్టీ రూపంలో దోచుకున్నారుగడిచిన ఆరు మాసాల కాలంలో 22 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల విశాఖపట్నంలో మాట్లాడారు.. దీనిని బట్టి జీఎస్టీ రూపంలో పిండేసి ఇప్పుడు వెన్నపూసినట్లుగా 5,18 శాతం మాత్రమే పరిమితం చేస్తున్నట్లు చెప్తున్నారుజీఎస్టీ తో నిత్యవసర వస్తువుల ధరలు డబుల్ అయ్యాయి10 రూపాయలు ఉన్న ఉప్పు పాకెట్ 20 రూపాయలు అయింది..60 రూపాయలు ఉన్న కందిపప్పు 160 రూపాయలు అయింది..70 రూపాయలు ఉన్న ఆయిల్ పాకెట్ 160 రూపాయలు అయింది..మీరు వేసిన జీఎస్టీ రొట్టెలు తినే పేదవాడి మీద ఎక్కువ జీఎస్టీ లగ్జరీ వస్తువుల మీద మాత్రం తక్కువ జీఎస్టీ ఉండేది.. ఫైవ్ స్టార్ హోటల్లో ఫుడ్ కి తక్కువ జీఎస్టీ వేస్తే చిన్న హోటల్లో కప్పు టీ కి మాత్రం ఎక్కువ జీఎస్టీ వేసి దోచుకున్నారుపెట్రోల్ ,డీజిల్ జీఎస్టీ లో చేర్చాలని తద్వారా పన్ను రేటు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని చాలా రాష్ట్రాలు విజ్ఞప్తి చేశాయి.. ఇప్పటి వరకు పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేలేదుమీరు శవ పేటికలకు కూడా జీఎస్టీ వేసారు శవాలను దహనం చేసే సమయంలో చెల్లించే సొమ్ముపై జీఎస్టీ తీసేయాలని విజ్ఞప్తి చేశారుఇప్పుడు మీరు తగ్గించిన జీఎస్టీ ఫలాలు పేదోడి కి ఎంత వరకు అందుతాయో చూడాలన్నారు. నిన్న తగ్గిన జీఎస్టీ అమలులోకి వచ్చిన పాత ధరలే తీసుకున్నట్లు వార్తలు చూసాంఇన్ని సంవత్సరాల తరువాత ఎన్నికలు వస్తున్నాయని రియలైజ్ అయి జీఎస్టీ తగ్గిస్తున్నట్లు నిర్ణయం తీసుకుందికేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఒక చేతితో ఇచ్చి మరొక చేతితో తీసుకునట్లు ఉందిజీఎస్టీ కౌన్సిల్ ను ప్రజాస్వామ్య బద్దంగా ఏర్పాటు చేయాలి...కేంద్ర ప్రభుత్వం ది పెత్తనం ఉందితెలంగాణ రాష్ట్రం కొత్త జిఎస్టి వల్ల ప్రతి సంవత్సరం 7000 కోట్ల రూపాయలు నష్టపోతుందిరాష్ట్రాలు నష్టపోతున్న దానిని కేంద్ర ప్రభుత్వమే భరించాలి.. జీఎస్టీ తగ్గించి కేంద్ర ప్రభుత్వం మీ చావు మీరు చావండి అన్న విధంగా వ్యవహరిస్తున్నారుసంక్షేమం మొత్తం రాష్ట్రాల మీద రుద్దుతున్నారు.. కేంద్ర ప్రభుత్వ మాత్రం సెస్ ల పేరుతో దండుకుంటున్నారు జీఎస్టీ తీసుకొచ్చినప్పుడు 10 సంవత్స రాల పాటు రాష్ట్రాల నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది అని చెప్పారు.. కానీ పూర్తిస్థాయిలో భర్తీ చేయలేదుఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నష్టపోతున్న 7 వేల కోట్ల రూపాయల పై మాకు ఎంత ఇస్తారు ప్రామిస్ చేయాలిరాష్ట్రాలు నష్టపోతున్న దానిపై తెలంగాణలోని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి ,బండి సంజయ్ లు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడించాలి..మీరు కేంద్రం నుండి స్పష్టత ఇవ్వాలని పొన్నం ప్రబాకర్ స్డిమాండ్ చేసారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పటికే వర్షాలు దంచికొడుతు న్నాయి. జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది. వర్షాలకు వరదలు పోటెత్తుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్–ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 7.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీర ప్రాంతాలు, ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఒడిశా వరకు ద్రోణి కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్లు, 3.1 కిలోమీటర్ల వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26న ఏపీ తీరాన్ని ఆనుకొని వాయువ్య, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో అతిభారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం వికారాబాద్,



సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.

# ఊరిస్తున్న పదవులు...ఇంకెన్నాళ్లు

**హైదరాబాద్ :** ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులు, కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశావహులను ఊరిస్తూనే ఉన్నాయి. త్వరలోనే పదవుల పంపకం అంటూ అటు ప్రభుత్వం, ఇటు పార్టీ అధిష్ఠాన పెద్దలు ప్రకటనచేయడం. ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిందని ఆశావహులు తీవ్రంగా నిరుత్సాహపడు తున్నారు. పదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేయడం.. అధికారంలోకి వచ్చాక నాయకుల చుట్టూ తిరగడం, కలిసిన వారికల్లా దండాలు పెట్టి అలసిపోయే స్థితికి వచ్చామని ఆవేదన చెందుతున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు పూర్తి కావస్తుంది. గతేడాది మార్చి నెలలో మొదటి విడతలో ఒకేసారి 37 మందిని కార్పొరేషన్ చైర్మన్లుగా రెండేళ్ల పదవీ కాలానికి నియమించారు. తర్వాత రైతు, విద్యా, బీసీ, మహిళా కమిషన్ తదితర పోస్టులను కూడా భర్తీ చేశారు. ఇంకా రాష్ట్ర స్థాయిలో 30 నుంచి 40 వరకు వివిధ కార్పొరేషన్ చైర్మన్లతో పాటు జిల్లాల పరిధిలో కూడా చైర్మన్లు, డైరెక్టర్ల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.ఇంకా భర్తీ చేయాల్సిన కార్పొరేషన్లలో ప్రధానంగా సివిల్ సప్లయ్, ఆర్టీసీ, మూసీ రివర్ ఫ్రంట్, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బేవరేజెస్, గొర్లు, మేకల పెంపకం దారుల కార్పొరేషన్, టీజీఐడీసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్ బోర్డు, గ్రామీ ణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధితో పాటు కులవృత్తుల కార్పొరేషన్లు, గీత, రజక, వడ్డెర, పద్మశాలి, గొల్ల కురుమ, మాదిగ, మాల, రెడ్డి, బ్రాహ్మణ, మున్నూరు కాపు, లంబాడ, ఆదివాసీలతో పాటు ఇతర బీసీ కులాలు, ఎంబీసీ, వివిధ కులాల ఫెడరేషన్లకు చైర్మన్లు, సభ్యులను నియమించాల్సి ఉంది.వీటితో పాటు జిల్లాల స్థాయిలో గ్రంథాలయం, బాలల



హక్కుల కమిషన్ లాంటి పదవులు కూడా ఖాళీగానే ఉన్నాయి. అయితే, మొదటి విడతలో భర్తీ చేసిన చైర్మన్ల పదవీ కాలం ఏడాదిన్నర కావస్తుంది. మరో ఆరు నెలల్లో కొందరి పదవీ కాలం ముగుస్తుంది. ప్రభు త్వం ఏర్పడిన మొదట్లోనే అన్ని పోస్టులను భర్తీ చేసుంటే రెండో విడతలో అదనంగా వందలాది మందికి అవకాశం కల్పించడానికి వీలుండేదన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. త్వరలోనే ఎస్సీ కమిషన్ పదవీ కాలం కూడా పూర్తి కావస్తోంది.ఇక పార్టీ పదవుల భర్తీలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకం జరిగి ఏడాది పూర్తయింది. అయినా, పీసీసీ కార్యవర్గం మాత్రం పూర్తిగా నియమించుకోలేని పరిస్థితి. అంతే కాకుండా జిల్లా కాంగ్రెస్, మండల, బ్లాక్ కమిటీలను కూడా కొత్తవారిని నియమించాల్సి ఉంది. పార్టీ పదవులు ఆశించే వారి సంఖ్య భారీగానే ఉంది. కాగా, మూడు నెలల క్రితం 27మందిని టీ పీసీసీ ఉపాధ్యక్షులుగా, 69 మందిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే.ఇంకా పీసీసీ అధికార ప్రతినిధులు, పీసీసీ కార్యదర్శులు, ఆర్గనైజర్, ప్రచార కార్యదర్శులు, పార్టీ కార్యవర్గ సభ్యులతో పార్టీ అనుబంధ సంఘాలకు రాష్ట్ర కమిటీలు, జిల్లా స్థాయి లో నియమించాల్సి ఉంది. వీటితో పాటు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్, ప్రచార కమిటీ చైర్మన్ పోస్టుల్లో కొత్త వారికి అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది. వర్కింగ్ పోస్టుల కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల భర్తీ మరింత ఆలస్యమవుతోందని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హిస్తే వేలాది మందికి పోటీ చేసే అవకాశం వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ పాలక వర్గాలు ఖాళీగానే ఉన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే 12 వేల మందికి పైగా సర్పంచ్‌లు, ఇక వార్డుల సభ్యులుగా దాదాపు లక్షకు మందికి పైగా పోటీ చేసే అవకాశం కల్పించవచ్చనే చర్చ జరుగుతోంది.ఇక వేల సంఖ్యలో ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్స్, వందల సంఖ్య లో జెడ్పీటీసీలుగా పోటీ చేసే అవకాశం వస్తుంది. పార్టీ పదవులు, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయడం వల్ల వచ్చే అన్ని ఎన్నికలకు పార్టీ కేడర్ ఉత్సాహంగా పని చేయడానికి ఆస్కారం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, పదవుల పంపకం విషయంలో అటు ప్రభుత్వం, ఇటు పార్టీ పరంగా ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

## 77కోవర్ట్ ఆపరేషన్ లో భాగమే మావోయిస్ట్ కేంద్రకమిటీ సభ్యుల హత్య

సిపిఐ ( ఎమ్ ఎల్) సిపి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్

హైదరాబాద్ సెప్టెంబర్ 23

సిపిఐ ( ఎమ్ ఎల్) మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి,రామచంద్ర రెడ్డి లను ముదస్తుగానే. తమ అధీనంలో ఉంచుకొని చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపి ఎన్కౌంటర్ కత అల్లుతున్నారని మల్లేపల్లి ప్రభాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు కేంద్ర కమిటీ సభ్యులకు మూడంచెల భద్రతా రక్షణ మిలిషియా సభ్యులు ఉంటారని అలాంటి భద్రత సిబంది ఎవరు మరణించకుండా కేవలం ఇద్దరు కేనీ ద్ర కమిటీ సభ్యులే ఈ ఎన్కౌంటర్ లో మరణించారని పోలీసులు ప్రకటించడం పూర్తిగా బూటకమే, ఇందులో అనేక విషయాలు అనుమలకు చేకూరుస్తున్నాయి కావున ఇట్టి విషయమై రిటైడ్ జడ్జి చేత విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.గత21 నెలలుగా దండకారణ్యం పూర్తిగా పోలీస్ బూట్లు, తుపాకీ మోతలతో ,బూటకపు ఎన్కౌంటర్ లతో తెల్లారుతుంది ,ఆదివాసీలపై యుద్ధం,ఆపాలని మావోయిస్టు లతో చర్చలు జరుపాలని కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ లకు అనేక,హక్కుల సంఘాలు మొర పెట్టుకున్న మీతో మాట్లాడే అవకాశం లేదు అనే విధంగా మోడీ,అమిత్ షా నియంతల పాలనను కొనసాగిస్తున్నారు త్వరలో ప్రజా తిరుగు బాటు తప్పదని హెచ్చరించారు.

## పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు

-మొదటిపేజీ తరువాయి

పాట్లు రాకుండా నిర్మాణం.. మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని వివరించారు. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో ఆదివాసీ సంఘాల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తాను ఇక్కడికి వచ్చానని చెప్పుకొచ్చారు. సంప్రదాయంలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఉండాలనేదే తమ అభిమతమని ఉద్ఘాటించారు. మేడారంపై నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

**భక్తితో పనిచేయాలి..**

రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్లుగా సమ్మక్క – సారలమ్మ ఆలయం ఉందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఆదాయం ఆశించి కాదని%% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ఆ బాధ్యత ఆదివాసీలపై ఉంది..**

జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటి పారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైన చోట చెక్ డ్యామ్‌లు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే వందరోజులు సమ్మక్క – సారలమ్మ అమ్మవార్ల మాలధారణ చేసినట్లుగా నిష్టతో పనిచేయాలని సూచించారు. మేడారం ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత ఆదివాసీలపై ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో ఆ 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై 'సుప్రీం' స్టే

**ఢిల్లీ:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆదేశాలు సరే... ఆచరణకు దారేదీ...

**వరంగల్ :** సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో పంచాయితీల నిర్వహణ భారాన్ని నెత్తికెత్తుకున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రస్తుతం దసరా పండుగ నిర్వహిం చడం ఎలా అనే అయోమయంలో పడ్డారు. రెండు సంవత్సరాలుగా పంచాయతీల నిర్వహణ బాధ్యతలను చేపట్టిన పంచా యతీ కార్యదర్శులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఇప్పటికే జేబు నుంచి చెల్లింపులు చేస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, మైనర్ రిపేర్లు చేయిస్తు న్నారు. ఈ క్రమంలో దసరా పండుగ నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు గుది బండగా మారింది.దాదాపు 13 నెలలకు పైగా పంచాయతీల నిర్వహణ బిల్లుల చెల్లింపు నిలిపివేయడంతో, కొంతకాలం ఫర్మ్‌ల ద్వారా ఎలక్ట్రికల్ సామాగ్రి, పైప్ లైన్లకు సామాగ్రి, ఇతర సామాగ్రి తెచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. అయితే ఇప్పుడు ఫర్మ్ యజమా నులు కూడా పంచాయతీలకు సామాగ్రి ఉద్దెరగా ఇవ్వడానికి నిరాకరిస్తున్నారుదీనితో గత కొంతకాలంగా తప్పనిసరి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు తమ వేతనాల్లో నుంచి కొంత గ్రామ ప్రజల ఇబ్బందుల తీర్చడానికి వినియోగిస్తుండగా, ఇంకొంతమంది బయట అప్పులు తెచ్చి గ్రామాల్లో పైప్ లైన్ల మరమ్మత్తులు, వీధిలైట్లు, ఇతర చిన్న చిన్న మరమ్మత్తులు చేయించారు. అది కూడా ఇప్పుడు మరింత భారం కావడంతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ బయటకు చెప్పుకోలేక లోపల దాచుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 482 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఒక్కో పంచాయతీకి తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల వరకు బిల్లులు బకాయి ఉన్నట్లు చెబుతున్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 5 కోట్ల వరకు పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నట్టు చెబుతున్నారు. ఇటీవల ముత్యాలమ్మ బోనాల పండుగ ప్రతి గ్రామంలో నిర్వహించగా అప్పుడు కూడా అప్పు తెచ్చి నిర్వహించామని, ఇప్పుడు అప్పు కూడా అప్పుడు పుట్టని పరిస్థితి నెలకొందని వాపోతున్నారుప్రతిరోజు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్ల డీజిల్ ఖర్చులు కూడా చెల్లించే పరిస్థితి లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తే సర్పంచులు బాధ్యతగా తీసుకొని ఘనంగా దసరా పండగ నిర్వహించే పరిస్థితి ఉండగా, పంచాయతీ కార్యదర్శులు ఆ స్థాయిలో నిర్వహించలేకపోతున్నట్లు చెబుతున్నారు. నిత్యం తాగునీరు, పారిశుధ్య నిర్వ హణ, వీధిలైట్లు, చిన్న చిన్న మరమ్మతులకు చేతి నుండి డబ్బులు పెట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. గ్రామాల్లో సర్పంచులు లేకపోవడం వల్ల దసరా పండగ నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు గుదిబండగా మారింది. ఇప్పటికే చేతి నుండి కొంత, అప్పు తెచ్చి మరికొంత పెట్టుబడి పెట్టి గ్రామాల్లో నిర్వహణ భారాన్ని తలకు మించినప్పటికీ మోస్తున్నామని ఇప్పుడు దసరా పండుగ నిర్వహిం చడం తమకు గగనంగా మారిందని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి :





నీలం మధు

**సామాన్యుడి అస్త్రం, పటాన్ చెరు:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కుటుంబ సంప్రదాయం కొనసాగిస్తూ గత 18 ఏళ్లుగా దుర్గమాతను నెలకొల్పుతున్నారు. శరన్నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆయన స్వగృహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గమాత సన్నిధిలో ఈ ఏడాదికీ అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "18వ ఏట దుర్గమాతను నెలకొల్పడం నా జీవితంలో గొప్ప అదృష్టం. అమ్మ అనుగ్రహం లేకుండా ఏ పని జరగదు. శరన్నవ రాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో అమ్మను ఆరాధించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్నిచ్చే పుణ్యకార్యం. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడం నిజంగా సంతోషకరం. అమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. చిట్కుల్ గ్రామంలో దుర్గమాత సన్నిధి ఏర్పాటు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి వేళ స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి విచ్చేసి పూజలు చేస్తారు. గ్రామస్తులు కూడా ఈ సంప్రదాయాన్ని గర్వకారణంగా భావిస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నిరంతరాయంగా జరుగుతున్న ఈ ఆరాధన ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. దుర్గమ్మ పూజల అనంతరం గ్రామ ప్రజలతో మధు ముదిరాజ్ కాసేపు మమేకమయ్యారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనేలా అమ్మ ఆశీస్సులు దోహదం చేస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. శరన్నవరాత్రులు వచ్చిందంటే ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంటుంది. అటువంటి పవిత్ర వేళలో ప్రజలందరికీ శాంతి, సుఖసమృద్ధులు కలగాలని కోరుకుంటూ మధు ముదిరాజ్ చేసిన పూజలు విశేషంగా మారాయి.

# జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల హీటు

### రాజకీయాల్లో ఉత్కంఠ పార్టీల వ్యూహాలు సర్వేల సిగ్నల్






**సామాన్యుడి అస్త్రం, జూబ్లీహిల్స్ :** "హైదరాబాద్ గుండె"గా చెప్పబడే జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరోసారి రాజకీయ సుడిగుండంగా మారింది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణం తరువాత ఖాళీ అయిన ఈ స్థానం కోసం త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ తమ సిట్టింగ్ సీటును కాపాడు కునేందుకు పావులు కదుపుతుంటే, మరోవైపు కాంగ్రెస్ టికెట్ పోరుతో హీటెక్కింది. బీజేపీ తన సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తుండగా, మజ్లిస్ మాత్రం "పోటీనా మద్దతా?" అనే సందిగ్ధంలో నిలిచింది. బీఆర్ఎస్ ముందే బరిలో మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను రంగంలోకి దించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఇప్పటికే వారి కుటుంబం ఇంటింటి ప్రచారం మొదలు పెట్టగా, కేటీఆర్ స్వయంగా సన్నాహక సమావేశం నిర్వహించి వ్యూహాలకు దిశానిర్దేశం చేశారు. సర్వేలు కూడా ఎక్కువగా బీఆర్ఎస్ వైపు వంగడంతో గులాబీ శిబిరం ధీమాగా ఉంది. కాంగ్రెస్‌లో టికెట్ గందరగోళం అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్‌లో అయితే నిజంగానే రచ్చ రచ్చ. బొంతు రాంమోహన్, గద్వాల విజయలక్ష్మి, నవీన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి పేర్లు చర్చలో ఉన్నాయి. "రావాలి అంజన్న.. కావాలి అంజన్న" అంటూ మందడి అంజన్ కుమార్ యాదవ్ పోస్టర్లు రావడం పోటీనీ మరింత రసవత్తరంగా మార్చింది. బీజేపీమజ్లిస్ దారిలో మెలకువ బీజేపీ లోకల్ స్థాయిలో చురుకుగా కదలకపోవడంతో అక్కడి వరకు పరిమితమైంది. లంకల దీపన రెడ్డి, బండారు విజయలక్ష్మి పేర్లు వినిపిస్తున్నా, ఆచరణలో బలమైన ప్రదర్శన కనిపించడం లేదు. మరోవైపు మజ్లిస్ మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. సర్వేల సంకేతం ఇప్పటి వరకు వచ్చిన సర్వే ఫలితాలన్నీ బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని చూపుతున్నాయి. ఒక సర్వేలో 63 శాతం ఓట్లు గులాబీ పార్టీ ఖాతాలోకి వెళ్ళే అవకాశం ఉందని తేలింది. కాంగ్రెస్ రెండో స్థానంలో, బీజేపీ మూడో స్థానంలోనే పరిమితమవుతుందని అంచనాలు.

# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు




**న్యూఢిల్లీ :** దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37 వేల 263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది.

పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది.రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది.ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వెయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది.కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఆర్థిక సమతుల్యత లోపాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు కేంద్ర?రాష్ట్ర సంబంధాల్లోని ఒత్తిడిని, ఆదాయ పంపిణీలోని సమస్యలను గుర్తుచేస్తాయి. రుణ నిర్వహణపై దృష్టి సారించకపోతే, దేశ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19 వేల 865 కోట్లు, ఒడిశా రూ. 19 వేల 456 కోట్లు, ఝార్ఖండ్ రూ. 13 వేల 564 కోట్లు, కర్ణాటక రూ. 13 వేల 494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది.

## ప్రజలను, పార్టీలను మోసగించడంలో అరికెపూడి గాంధీ ఘనుడు

: భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. భూ ఆక్రమణల ఆరోపణలు వస్తున్నా ఎమ్మెల్యే నిశ్శబ్దంగా వ్యవహరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. "గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని చేసేది ఆక్రమణలేనా? ప్రజలు గెలిపిస్తే పార్టీలు మార్చి అక్రమాలకు పాల్పడటం ఏ నైతికత?" అంటూ ఆయన ప్రశ్నించారు.భూ ఆక్రమణలపై ఆరోపణలు: గాజులరామారంలోని భూములపై సర్వే నంబర్ 307 పరిధిలో అరికెపూడి గాంధీ ఆక్రమణలకు పాల్పడ్డారని వస్తున్న ఆరోపణలు నిజమేననేలా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని రవీందర్ యాదవ్ ఆరోపించారు. పేదలు కట్టుకున్న చిన్న ఇళ్లు కూల్చేసిన హైడ్రా అధికారులు, పెద్దల ఆక్రమణల విషయంలో మాత్రం వెనకడుగు వేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. "ప్రభుత్వ భూమి ఆక్రమించారని వస్తున్న ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పి నిజాన్ని ఒప్పుకోవాలి. అధికార యంత్రాంగం తిమింగళాల జోలికి పోకుండా పేదలపైనే ప్రతాపం చూపుతుంది" అని ఆయన మండిపడ్డారు.ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి: కాంగ్రెస్ పార్టీ మారిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రవీందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. "ప్రజలను, పార్టీలను మోసగించడంలో అరికెపూడి గాంధీ ఘనుడిగా పేరు తెచ్చుకున్నాడు" అని ఆయన ఎద్దేవా చేశారు. భారాసే పేదల అండ కేసీఆర్ పాలనలో ఒక్క పేదవాడికీ అన్యాయం జరగకుండా, పేదలకు శ్రీరామ రక్షగా నిలిచింది భారాసేనని రవీందర్ యాదవ్ గుర్తు చేశారు. "ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచేది కేవలం భారాస మాత్రమే. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై, అక్రమాలపై త్వరలోనే వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో భారాస మహా పోరాటం ప్రారంభిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు.

## జీఎస్టీ సంస్కరణలు..
## వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చింది. నవరాత్రి (ఈ నెల 22న) వేడుకల తొలిరోజున అమలులోకి రాగా.. ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి. ఓ వైపు జీఎస్టీ సంస్కరణలు.. మరో వైపు నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి. వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి. కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. ఇది కొనుగోలుదారులను ఆకర్షించింది. భారత్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం మాత్రమే 80వేల కంటే ఎక్కువగా ఎక్వైరీస్ రాగా.. దాదాపు 30వేల వాహనాలను డెలివరీ చేసింది. ఇక హ్యూందాయ్ సైతం 11వేల యూనిట్లు విక్రయించింది. కంపెనీలు జీఎస్టీ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందిస్తుండడంతో వినియోగదారులు కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.మారుతి, హ్యూందాయ్ తదితర అనేక కంపెనీలు జీఎస్టీ తగ్గింపునకు తోడు అదనంగా డిస్కౌంట్స్‌ను ఇస్తున్నాయి. మారుతి వాహనాలపై రూ.1.29లక్షల వరకు భారీ డిస్కౌంట్స్ ఇస్తున్నది. మారుతి ఎస్-ప్రెస్సో కారు ధర రూ.1.29 లక్షలు తగ్గించి ప్రస్తుతం రూ.3.50 లక్షల ప్రారంభ ధరకు అమ్ముతున్నారు. మహీంద్రా బొలెరో, బొలెరో నియో రూ.2.56 లక్షల వరకు తగ్గాయి. టాటా పంచ్, కియా సైరోస్ కూడా రూ.1.6 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. ఈ పండుగ సీజన్ ఆటోమొబైల్ కంపెనీలకు కీలక సమయం. ఎందుకంటే ఇది వారి వార్షిక అమ్మకాలు ఈ సమయంలో గణనీయంగా ఉంటాయి. గత కొన్ని నెలలుగా భారత ప్రయాణీకుల వాహన పరిశ్రమ బలహీనమైన అమ్మకాలతో ఇబ్బంది పడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు దాదాపుగా స్థిరంగా ఉన్నాయి. సంవత్సరం వారీగా వృద్ధి మొదట్లో 1-4శాతం ఉంటుందని అంచనా వేసింది. అయితే, జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ఈ వృద్ధి రేటు 5నుంచి7శాతానికి చేరుకుంటుందని అంచనా. ఎస్‌అండ్‌పీ గ్లోబల్ మొబిలిటీ కూడా 2026కి భారతదేశంలో ప్రయాణీకుల వాహన పరిశ్రమకు దాని వృద్ధి అంచనాను 4.1శాతం నుంచి 8.5శాతానికి పెంచింది. ఆటోమొబైల్ రంగం త్వరలో మాంద్యం నుంచి బయటపడే అవకాశం ఉందని అంచనా వేసింది.

## విలవిలలాడుతున్న రూపాయి

**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది. సోమవారం నాటి ముగింపు 88.32తో పోలిస్తే ఈ పతనం నమోదైంది. ఇది రూపాయికి ఆల్ టైమ్ రికార్డు కనిష్ఠ స్థాయి.విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకొని, భారీగా డాలర్లను కొనుగోలు చేయడమే రూపాయి పతనానికి తక్షణ కారణంగా కనిపిస్తోంది. సోమవారం ఒక్కరోజే ఎఫ్‌పీఐలు రూ. 2,900 కోట్ల విలువైన షేర్లను విక్రయించారని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ తెలిపారు. దీంతో మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొందని ఆయన వివరించారు.దీనికి తోడు, భారత వస్తువులపై అమెరికా సుంకాలు పెంచడం, హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం వంటి అంశాలు కూడా రూపాయిపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు అంటున్నారు. మార్కెట్‌లో డాలర్ల సరఫరాదారుగా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) ఉన్నప్పటికీ, కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి నేరుగా జోక్యం చేసుకోవడం పరిమితంగానే ఉందని భన్సాలీ పేర్కొన్నారు. ఈ వారం కొన్ని ఐపీవోల ద్వారా రూ. 7,500 కోట్లు మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ, డాలర్ల కొనుగోళ్ల ముందు ఆ మొత్తం సరిపోలేదని ఆయన తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య విధాన అనిశ్చితి, రిస్క్ తీసుకోవడానికి ఇన్వెస్టర్లు వెనుకాడటం కూడా రూపాయి పతనానికి దోహదపడింది. అయితే, అక్టోబర్ 19న జరిగే సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని షిన్హాన్ బ్యాంక్ ఇండియా ట్రెజరీ హెడ్ కునాల్ సోధానీ అంచనా వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ ఆరంభంలో డాలర్‌తో రూపాయి 88.44 వద్ద ముగిసి, అప్పటి రికార్డు కనిష్ఠాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి మరింత బలహీనపడింది.

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

**ఇంటర్నెట్ డెస్క్:** వందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పాట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.